సమావేశం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్28: తహసీల్ కార్యాలయంలో వకీల్ శనివారం రాజకీయ పార్టీల నాయకుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. తుది ఓటరు జాబితా విడుదల చేసిన సందర్భంగా పలు పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇక్కడ డీటీ శంకర్, ఆర్ఐలు అజీమ్, రాజేందర్, నాయకులు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి

మంథని, సెప్టెంబర్ 28: పట్టణంలోని, శ్రీపాద కాలనీ, పట్టణ శివారులో గల గౌడ్స్, పద్మశాలీ సామాజిక వర్గాలకు కేటాయించిన ఫ్లాట్లలోఎలాంటి పట్టాలు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోరుతూ శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేశ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బూడిద తిరుపతి, బాపు, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

మంథని, సెప్టెంబర్ 28: స్థానిక సాంఘిక సంక్షేమ బాలురు గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం గద్దల పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంథని ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానందం, డాక్టర్ శ్రీవాణిలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సమావేశం

ఎలిగేడు,సెప్టెంబర్ 28: ధూళికట్ట సింగిల్ విండో కార్యాలయంలో ఆదివారం ఉదయం 10గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, సీఈవో రవీందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, డైరెక్టర్లు, అధికారులు హాజరు కావాలని కోరారు.

రాజీతో సత్వర న్యాయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డీ హేమంత్‌కుమార్
- జిల్లావ్యాప్తంగా లోక్ అదాలత్‌లో 21,745 కేసుల పరిష్కారం

పెద్దపల్లి కమాన్ : మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డీ హేమంత్‌కుమార్

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 28 : కక్షిదారులు రాజీ కుదర్చుకుంటే ఇరువర్గాలకు సత్వర న్యాయం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డీ హేమంత్‌కుమార్ సూచించారు. శనివారం పెద్దపల్లి సబ్‌కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కక్షిదారులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. చిన్న చిన్న తగాదాలతో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు.. ప్రజలు బ్యాంకుల్లో తీసుకున్న లోన్లు ఎగొట్టకూడదని.. అధికారులతో సామరస్యంగా చర్చించి వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేసుకోవాలని సూచించారు.. జిల్లాలోని అన్ని కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 21,745 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఇందులో క్రిమినల్, సివిల్, మోటార్ వెహికిల్, యాక్సిడెంట్, మెయింటనెన్స్, గృహహింస, భూ తగాదాల, చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటీ అథారిటీ, బ్యాంకు లోన్స్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ చాలన్స్, తదితర కేసులను పరిష్కరించినట్లు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే స్వప్నరాణి, జూనియర్ సివిల్ జడ్జి ఎస్ రాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కిడి భాస్కర్, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐలు ప్రవీణ్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

360 కేసులు పరిష్కారం

మంథని, సెప్టెంబర్ 28: మంథని కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో 360 కేసులను పరిష్కరించినట్లు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మూల స్వాతిగౌడ్ తెలిపారు. కక్షిదారులకు రాజీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు కే రఘోత్తమరెడ్డి, సీఐ రాజు, న్యాయవాదులు ఎస్.భాస్కర్ రెడ్డి, కటుకం శ్రీనివాస్, బొట్ల ఆంజనేయులు, శశిభూషన్ కాచే, కన్నూరి శ్రీహరి, ఎస్ఐలు రమేశ్, పీ చంద్రకుమార్, అనిల్, బ్యాంకు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

896 కేసులు పరిష్కారం

సుల్తానాబాద్, సెప్టెంబర్ 28 : సుల్తానాబాద్‌లోని మున్సిఫ్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించగా 896 కేసులు పరిష్కారమైనట్లు జడ్జి గణేశ్ తెలిపారు. కార్యక్రమంలో పడాల శ్రీరాములు, జోగుల రమేష్, ఏపీపీ శ్యాంప్రసాద్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు అలూరి శ్రీనివాస్‌రావు, సీఐ సుబ్బారెడ్డి, సుల్తానాబాద్, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, శ్రీధర్, వెంకటేష్‌లతో పాటు పలువురు న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరలున్నారు.

ధర్మారం : మాట్లాడుతున్న జడ్జి వెంకట్ సచిన్ రెడ్డి

358 కేసుల పరిష్కారం

ధర్మారం,సెప్టెంబర్28: నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 358 కేసులు పరిష్కరించినట్లు జడ్జి వెంకట్ సచిన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నార ఆశోక్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి, లోక్ అదాలతో సభ్యుడు ఆకారి రాజేశం, జాయింట్ సెక్రెటరీ నూనె సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ భీమారపు సంపత్, సీనియర్ ఈసీ మెంబర్ గడ్డం లింగారెడ్డి, స్తానిక ఎస్ఐ శీలం లక్ష్మణ్, సూపరింటెండెంట్ కొమురయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : మాట్లాడుతున్న జడ్జి గణేశ్

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 28: లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం సాధ్యమని గోదావరిఖని ఆదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల అన్నారు. శనివారం ఆదనపు జిల్లా, మున్సిఫ్‌కోర్టు కాంప్లెక్స్‌లో వేర్వరుగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. అనంతరం కోర్టు అవరణలో పిరమిడ్ సోసైటీ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఇక్కడ అసిస్టెంట్ పీపీ నహెడా ఫర్వీన్, గోదావరిఖని ఏసీపీ రమేశ్, సీఐ ఇంద్రాసేనారెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రసాదరావు, ఎస్ఐలు సతీశ్, వెంకట్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, సీనియన్, జూనియర్ న్యాయవాదులు కిషన్‌రావు, శైలజ, పెటెట శ్రీనివాస్, పుర్మా శ్రీనివాస్, ముచ్చకుర్తి కుమార్, లోక్ అదాలత్ సభ్యులు ప్రకాశ్, పెట్టం శ్రీనివాస్, ప్రదీప్‌కుమార్, నూతి సురేశ్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

పెద్దపల్లి, సెప్టెంబర్28: జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులు, వాటి పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చివరి దశకు చేరుకున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.టీఎస్ఈడబ్ల్యూఐసీ ఈఈ అనిత, పంచాయతీరాజ్ ఈఈ గిరీష్ బాబు, ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్ పాల్గొన్నారు.

పిల్లలందరికీ పోషకారం అందించాలి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 28: అంగన్‌వాడీల్లోని పిల్లలందరికీ పౌష్టికాహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పోషణ్‌మా 2024 కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో శనివారం ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి గర్భిణులకు సీమంతాలు చేశారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కాభవనాలు

ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణారావు.. నియోకవర్గంలోని అన్ని మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు తెలిపారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు కఠారి రేవతీరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా సంక్షేమ శాఖాధికారి ఎండీ రఫూఫ్‌ఖాన్, సీడీపీవోలు కవిత, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు రాజయ్య, జిల్లా సంక్షేమశాఖలకు అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 28: పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. భూపతిపూర్‌లోని కేజీబీవీని శనివారం పరిశీలించారు. రఘవంశీ మెషిన్స్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి పల్లెపాటి, తెలంగాణ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేశ్, ప్రాజెక్ట్ మేనేజర్ మెర్సీ మేరీ ఆధ్వర్యంలో కేజీబీవీలో రూ. 7లక్షలతో నిర్మించిన 10 అదనపు మరుగుదొడ్లను కలెక్టర్ ప్రారంభించారు. విద్యాలయంలో 10 అదనపు టాయిలెట్లను నెలన్నర క్రితం ప్రారంభించి పూర్తి చేశామని నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ మెర్సీ మేరీ, నిర్మాన్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ మహేశ్ కుమార్, జెండర్, ఈక్విటీ కో-అర్డినేటర్ కవిత, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, సంబంధిత అధికారులు ఉన్నారు.

హెచ్ఎం సేవలు మరువలేని

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 28: హెచ్ఎం లక్ష్మీనారాయణ సేవలు మరువలేని పీఆర్టీయూ పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఎల్. రాములు అన్నారు. రంగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం తాటిపల్లి లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని స్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనారాయణ దంపతులను పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో లింగయ్య, సీహెచ్. సదాశివ, నరేందర్, విద్యార్థులు, పాల్గొన్నారు.

హెచ్ఎం దంపతులను సన్మానిస్తున్న టీచర్లు

B.Ed. (Admissions)
Few Management seats are available with affordable Fee at
Alexander B.Ed.College
Urdu, English, Telugu Medium in Mugdumpur, Karimnagar.
Cell: 86887 63015, 81794 85260

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-000
BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All
బిల్డింగ్ అమ్మబడును
★బోయినపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా 10 రూంలు గల బిల్డింగ్ అమ్మబడును. 3 రోడ్లు కలవు. వివరాలకు సంప్ర|| సెల్: 87903085014.
NTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు

పెద్దపల్లి, సెప్టెంబర్28: అంతర్జాతీయ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం పెద్దపల్లిలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేశారు. స్థానిక సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు రేబీస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శంకర్, డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్, సహాయ సంచాలకులు డాక్టర్ వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్థల సేకరణకు వినతి పత్రం

కమాన్‌పూర్, సెప్టెంబర్ 28: సర్దార్ సర్వాయి పాపన్న, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు మండల కేంద్రంలో స్థలం కేటాయించాలని కోరుతూ మండల ప్రత్యేక అధికారి కాటం భాస్కర్‌కు ప్రజలు శనివారం వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం వద్ద సర్వాయి పాపన్న విగ్రహానికి, కమాన్‌పూర్ పాత బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహం కోసం స్థలం కేటయించాలని కోరారు.మాజీ ఎంపీపీ మల్యాల రాంచం ద్రం గౌడ్, నాయకులు రంగు సత్యనారాయణ, నల్లవెల్లి శంకర్, మచ్చగిరి రాము, జంగపల్లి అజయ్, లక్ష్మణ్, ఇనగంటి పాపారావు, రాజయ్య గౌడ్, మధుసూదన్, లల్లు, లక్ష్మీరాజం, జంగపల్లి చిన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో బదిలీలు

పెద్దపల్లి, సెప్టెంబర్28: టీజీఎన్పీడీసీఎల్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో 197 మంది విద్యుత్ ఉద్యోగులను బదిలీ చేసినట్లు ఎస్ఈ బొంకూరి సుదర్శన్ శనివారం తెలిపారు. ఎస్ఈ కార్యాలయంలో 89, పెద్దపల్లి ఎంఆర్‌టీ డివిజన్‌లో 7, పెద్దపల్లి ఆపరేషన్ డివిజన్‌లో 46, మంథని ఆపరేషన్ డివిజన్‌లో 55 మంది బదిలీ అయ్యారని వెల్లడించారు..

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, సెప్టెంబర్28: పెద్దపల్లి టౌన్ -1, 2 సెక్షన్ పరిధిలోని 11కేవీ సబ్ స్టేషన్లు, విద్యుత్తు లైన్ల మరమ్మత్తుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పెద్దపల్లి ఏడీఈ ఎం సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 -10 గంటల వరకు, ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట దాకా విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్28: మండల కేంద్రానికి చెందిన చెప్యాల వినోద్ శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో తన ఇంటికి ప్రహారీ నిర్మించుకుంటున్న క్రమంలో పక్కనే ఉన్న కొంత మంది ఇంటి గోడ నిర్మించవద్దని పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐ పిలిపించడంతో మనస్తాపానికి గురైన వినోద్ ఇంటికి వచ్చి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ దవాఖాన కు తీసుకెళ్లారు. ఈ విషయమై ఎస్సై వెంకటేశ్ ను వివరణ కోరగా అలాంటిదేమి లేదని చెప్పారు.

12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్28: రాష్ట్రంలో మాదిగల జనాభా ప్రాతిపదికన కాంగ్రెస్ ప్రభుత్వం 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. మాదిగల మేలుకొలుపు యాత్ర శనివారం జిల్లా కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిరి ఫంక్షన్ హాలులో ఆయన మాట్లాడారు. సప్రీం కోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసినట్లుయితే మాధిగలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఏబీసీడీ వర్గీకరణ చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇస్తే బీజేపీ చేసినట్లు మంద కృష్ణ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్ఎస్‌యూఐ మాజీ జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్, మేడి పాపయ్య, చిలుక రాజేశం, సంకెనపల్లి లక్ష్మణ్, బొంకూరి అన్వేష్, మూల్కురి కమల్, బూడిద శంకర్, ఆనంద్, తిరుపతి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మారం,సెప్టెంబర్ 28: ధర్మారంలోని ఆవుల లక్ష్మి కుటుంబానికి ఎన్ఆర్ఐ డ్యాగేటి ఉదయ్ యాదవ్ డ్యాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా శనివారం రూ.5 వేలు సాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ పెరుమాండ్ల ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ ఈదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, సెప్టెంబర్ 28: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. దాతల సహకారంతో మదన పోచమ్మ ఆలయం చుట్టూ నిర్మించనున్న ప్రహరీకి ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పెగడపల్లి- ఓదెల వరకు డబుల్ రోడ్డుకు నిధులు, ఆలయ ఆవరణలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, ఇతర అవసరాలను గుర్తించి అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం దాతలను ఎమ్మెల్యే సన్మానించారు. ఇటీవల అర్చక రత్న అవార్డు అందుకున్న ఆలయ అర్చకుడు ఆరుట్ల నరసింహాచార్యను సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యేను గజమాలతో ఆలయ పాలకవర్గ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల మలేశం, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, యాదవ సంఘం నాయకులు ఆలయ డైరెక్టర్లు, పాల్గొన్నారు.

ఓదెల : అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎల్వోసీ అందజేత

ఓదెల, సెప్టెంబర్ 28: రూపునారాయణపేటలో బొంగోని నారాయణ అనారోగ్యంతో బాధ పడుతుండగా చికిత్స కోసం ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్ఓసీని శనివారం అందజేశారు. రూ.1.50 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, నాయకులు మూల ప్రేంసాగర్‌రెడ్డి, బొంగాని శ్రీనివాస్, నీర్ల శ్రీనివాస్, చీకట్ల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్ పదవి యాదవులకే ఇవ్వాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్28: ఓదెల మల్లన్న దేవాలయం చైర్మన్ పదవి యాదవులకే ఇవ్వాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు యాదవ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఓదెల మల్లన్న ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేను సత్కరించారు. ఇక్కడ అఖిల భారత యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందన వేన రాజేందర్ యాదవ్, నాయకులు మారం తిరుపతి, ఓదెలు, తాత రాజు, మల్లేశ్, గట్టయ్య, రాజుకుమార్, మేకల మల్లేశ పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 28 : తిరుమల వేంకటేశ్వర స్వామి లడ్డూను కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపాక శ్రీనివాస్ కోరారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుల్తానాబాద్ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఒక్కరోజు ధర్మదీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌చారి, శ్రావణ్‌శర్మ, రమేశ్ శర్మ, శంకరాశర్మ, అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ముత్యాల రాధా, రవీందర్, కూకట నాగరాజు, బండారి సూర్య, గుండ రవీందర్, రాచూరి ప్రవీన్‌కుమార్, శివనాత్రి ప్రసాద్, శెట్టి శ్రీనివాస్, గాలపల్లి కుమార్, ఆడెపు శ్రీనివాస్, సిరిపురం రమేశ్ ఉన్నారు.

దొంగతుర్తిలో శాంతి హోమం

ధర్మారం,సెప్టెంబర్28: తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడడటంతో ఆలయం అపవిత్రమైందని భావిస్తూ దొంగతుర్తిలోని శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శాంతి హోమం చేశారు. ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ క్రతువు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై హోమం పూజలో పాల్గొన్నారు కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ సముద్రాల అశోక్ రావు, ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్, మాజీ ఎంపీపీ కొడారి అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఎంసీ మాజీ చైర్మన్ కొత్త నర్సింలు, కొలుముల ఫౌండేషన్ ఇన్ చార్జి వేల్పుల నాగరాజు, జంగ మహేందర్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్28: రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని, రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో చేపడుతున్న హైడ్రాతో ప్రజలను అయోమయంలోకి నెట్టిందని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు మీస అర్జున్‌రావు ఆరోపించారు. పెద్దపల్లిలోని ఏంబీ గార్డెన్‌లో మాట్లాడారు. జిల్లాలో బీజేపీ సభ్యత్వం టాప్‌లో ఉందన్నారు. ఇక్కడ నాయకులు పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, రవీందర్, కరుణాకర్, క్రాంతికుమార్, చక్రధర్‌రెడ్డి, శివంగారి సతీశ్, దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్28: గంజాయి, డ్రగ్స్ , సిగరెట్లకు దూరంగా ఉండాలని కూనారం హెచ్ఈవో ఆరెల్లి లక్ష్మణ్ సూచించారు. శనివారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించారు.

వైద్య శిబిరం

జూలపల్లి, సెప్టెంబర్ 28 : జూలపల్లిలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి, ఎంపీవో అనిల్‌రెడ్డి, కార్యదర్శి ఖాజా పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

పారిశుధ్య సిబ్బందిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

పెద్దపల్లి, సెప్టెంబర్28: శానిటేషన్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్ పర